క్లుప్తంగా

కమిటీ ఎన్నిక


పదాల రమేశ్, అధ్యక్షుడు


బాసాని రమేశ్, కార్యదర్శి

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని శివాలయంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు జక్కుల శ్యామ్ అధ్యక్షతన సమావేశం మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్నూరుకాపు సంఘం భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ధనపనేని వెంకటేశ్వర్లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం వెంకటాపురం పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పదాల రమేశ్, కార్యదర్శగా బాసాని రమేశ్ , ఉపాధ్యక్షులుగా తాటి శ్రీను, జాపతి వెంకన్న, సహాయ కార్యదర్శులుగా పటేల్ నాగరాజు, కొడేల జగదీష్, కాశేశ్వరపు సతీష్, అకుల శ్రీను, కోశాధికారిగా జల్లిగంపల లక్ష్మీపతిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దాసరి నారాయణ రావు, గౌరవ సలహాదారులు కూసం సాంబశివరావు, బెజ్జని సత్తిబాబు, నాయకులు రంగయ్యనాయుడు, జల్లిగంపల కళాధర్ తదితరులు ఉన్నారు.

నియామకం



కాటారం: కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల నూతన కమిటీని నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ మంగళవారం తెలిపారు. అధ్యక్షుడిగా గుమ్మాళ్లపల్లికి చెందిన కొలుగూరి రవీందర్, గౌరవ అధ్యక్షుడిగా మెరు గు రాజ్, ప్రధాన కార్యదర్శిగా అరికిల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా చంటి మల్లేశ్, సభ్యులుగా సాయిని నియమించినట్లు మహేందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన అనే సిద్ధాంతాలతో కేవీపీఎస్ ఏర్పాటు జరిగిందని తె లిపారు. నూతన కమిటీకి నియామక పత్రం అందజేసి అభినందనలు తెలిపారు.

వంతెన నిర్మించాలని వినతి

కాటారం: మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల పోతుల్వాయి బొర్ర వాగుపై హైలెవల్ వంతెన నిర్మించాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో పలువురు నాయకులు, ప్రజలు జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణికి వినతిపత్రం సమర్పించారు. వర్షాకాలం బొర్రవాగు ఉప్పొంగి ప్రవహించడంతో రాకపోకలకు ఇబ్బందులు కలడంతో పాటు ప్రమాదాలు, ప్రాణనష్టాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వంతెన నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో మోయిజ్‌ఖాన్, రవి, శ్రీనివాస్, పిన్నయ్య తదితరులు ఉన్నారు.

టీషర్టుల పంపిణీ



మహాముత్తారం: మండలంలోని ప్రేమ్‌నగర్ గ్రామానికి చెందిన యువకులకు సర్పంచ్ రమ్యవంశీరాజ్ చేతుల మీదుగా శ్రీపాదక్లబ్ పేరుతో ముద్రించిన టీషర్టును పంపిణీ చేశారు. ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్‌బాబు ఆదేశాల మేరకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటస్వామి, రాజునాయక్, అమర్‌సింగ్, దేవేందర్, తిరుపతి,బాపు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు తూచ్!

- విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు
- అర్హతలేని ఉపాధ్యాయులతో బోధన
- పట్టించుకోని అధికారులు
- కనీస వసతులు లేకుండా అనుమతులు



ములుగు రూరల్: జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వహణ కొనసాగుతుంది. నిబంధనలను గాలికి వదిలి విద్యను వ్యాపారం చేస్తూ లాభార్జనే లక్ష్యంగా యాజమాన్యాలు ప్రైవేటు పాఠశాలల నిర్వహణ చేపడుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో తూతూ మంత్రంగా ప్రైవేటు పాఠశాలలను తనిఖీలు నిర్వహించి అధికారులు చేతులు దులుపుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల్లో కనీస వసతులు లేకపోయిన అధికారులు చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. పాఠశాల ఆవరణలో విద్యార్థుల తరగతి ఆధారంగా వసూల్ చేస్తున్న ఫీజులు వివరాల పట్టికను ఏర్పాటు చేయవలసి ఉన్న యాజమాన్యాలు మాత్రం అవేమి పట్టించుకోవడం లేదు.

అర్హతలు లేనివారితో విద్యాబోధన

జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో అర్హతలు లేని ఉపాధ్యాయులను నియమించి విద్యాబోధన చేపడుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఇంగ్లిష్ మిడియం పాఠశాలల పేరుతో యాజమాన్యాలు విద్యను వ్యాపారంగా మార్చి లాభార్జనే లక్ష్యంగా కొనసాగిస్తున్నారు. అర్హతలు లేని ఉపాధ్యాయులను నియమించి విద్యాబోధన చేపడుతున్న పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు

ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు పొంది పాఠశాలలను నిర్వహిస్తున్నారు. పాఠశాల అనుమతులకు తప్పనిసరిగా సొంత భవనాలను చూపి అనుమతులు పొందాల్సి ఉంది. అయినప్పటికీ పాఠశాల యాజమాన్యాలు అద్దె భవనాలలో అరకొర వసతుల మధ్య పాఠశాలలను నిర్వహిస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, టాయిలెట్స్, క్రీడ మైదానం, ఫైర్ సేఫ్టీ అనుమతులు ఖచ్చితంగా ఉండాలి. కాని జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలో అవేమి కనిపించడం లేదు. అయినప్పటికి విద్యాశాఖ అధికారులు ఏ విధంగా అనుమతులు ఇచ్చారనే విషయంపై ప్రజలు విస్మయానికి గురవుతున్నారు. యాజమాన్యాలు పాఠశాలలో పాఠ్య పుస్తకాలు పుస్తకాలు, టై, బెల్ట్, యూనిఫాం వంటి వాటిని కూడా అధిక ధరలకు విక్రయిస్తూ విద్యార్థుల తల్లితండ్రులను దోపిడికి చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. విద్యాశాఖ అధికారులు మాముళ్ల మత్తులో నిబందనలను గాలికి వదిలేసి అనుమతులు ఇచ్చారనే ప్రచారం సాగుతుంది.

సామర్థ్యానికి మించి విద్యార్థుల తరలింపు

విద్యార్థులకు పాఠశాలకు తరలించేందుకు పాఠశాల యాజమాన్యాలు వాహనాలను ఉపయోగిస్తున్నారు. పాఠశాల వాహనాలలో సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలిస్తున్నారు. వాహనాలకు ఫిట్‌నెస్ ఉన్న వాహనాలను మాత్రమే వినియోగించాలి. అదే విధంగా ప్రతి ఒక్క వ్యాన్‌కు క్లీనర్ తప్పనిసరిగా ఉండాలి కాని లేకుండానే విద్యార్థులను వ్యాన్‌లలో తరలిస్తున్నారు.

చర్య తీసుకోవాలి



జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు చర్య తీసుకోవాలి. జిల్లాలో ఉన్నటువంటి ప్రతి ఒక్క పాఠశాలను విద్యార్థి సంఘం నాయలతో కలిసి సందర్శించి పాఠశాలలో ఉన్నటువంటి వసతులను పరిశీలిస్తాం. ప్రతి పాఠశాల పూర్తి నివేధికను తయారు చేసి ఉన్నత స్థాయి అధికారులకు అందిస్తాం. విద్యార్థులకు అన్యాయం జరిగే వరకు అంబేడ్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లి తండ్రులను కలుపుకొని ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

– బోద రాజు, ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్

విచారణ చేపడుతాం..



పాఠశాలల యాజమానులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యాబోధన చేపడుతున్న విషయంపై విచారణ చేపడుతాం. నిబంధనలు పాటించాని పాఠశాలలపై చర్య తీసుకుంటాం.

–పాణిని, డీఈఓ

'కంటి వెలుగు'పై అవగాహన


మొగుళ్లపల్లి: అవగాహన కల్పిస్తున్న కళాకారులు

మల్హర్: ప్రభుత్వం నేటి(బుధవారం) నుంచి నిర్వహించనున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంస్కృతిక కళాకారులు మండల కేంద్రం తాడిచర్లలో మంగళవారం అవగాహన కల్పించారు. ఈనెల 18 నుంచి జూన్ 30వ తేదీ వరకు మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్ణయించిన షెడ్యూల్ తేదీల వారిగా కార్యక్రమ నిర్వహణ సాగతుందని ప్రజలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించి, కంటి సమస్యలు ఉన్నవారికి అద్దాలు అందించడం జరగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంకర్, కళాకారులు సురేందర్, శిరీష, సుమలత, ప్రవీణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.


మల్హర్‌లో..

మహదేవపూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీడీపీఓ రాధిక, గ్రామ పంచాయతీ కార్యదర్శులు అంగన్‌వాడీ టీచర్లు ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


మహదేవపూర్: మాట్లాడుతున్న ఎంపీడీఓ

మొగుళ్లపల్లి: కంటివెలుగు కార్యక్రమంపై మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మంగళవారం జానపద కార్యక్రమం నిర్వహించారు. కళాకారుల బృందం పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణవేణి, మండల వైద్యాధికారి నాగరాణి, ఏపీఎం రవివర్మ, సర్పంచ్ మోటె ధర్మారావు, పంచాయతీ కార్యదర్శి నరేష్, కళాకారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

ములుగు రూరల్(గోవిందరావుపేట): గోవిందరావుపేట మండలం పస్రా గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గజ్జి మల్లికార్జున్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.లక్ష మూడు వేలను ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉద్యమకారుడి కుటుంబానికి బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాకవత్ నర్సింహనాయక్, ఎంపీటీసీ స్వరూప, పృథ్వీరాజ్, మోహన్, వాణి రాజునాయక్, రాజన్న, చందూలాల్, శ్రీనివాసచారి, మల్లేష్, సతీష్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యాత్రను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా 26వతేదీ నుంచి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టబోయే హాత్‌సేహాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఐయిత ప్రకాశ్‌రెడ్డి అధ్యక్షతన కార్యకర్తలతో జోడో యాత్ర సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు కార్యకర్తలకు దిశ, నిర్దేశం చేశారు. కార్యకర్తలు ఇంటింటా తిరుగుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. మండలాల అధ్యక్షులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం


రాజయ్య దంపతులను సన్మానిస్తున్న సభ్యులు

కాటారం: మండల కేంద్రంలోని గారెపల్లి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం భక్తులు విరాళాలు అందజేస్తున్నారు. ఇందులో భాగంగా తోట రాజయ్య-జయలక్ష్మి దంపతులు రూ.1,00116 విరాళంగా మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రాజయ్య దంపతులను శాలువాతో సన్మానించారు. దాతలు విరాళాలు అందించి ఆలయ పునర్నిర్మాణానికి సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కొట్టె శంకరయ్య, సభ్యులు రాజేశం, కొట్టె శ్రీహరి, జక్కు మొగిలి, పసుల రాంచంద్రం, గొరోజు రామన్న, కొట్టె ప్రభాకర్, ఆలయ అర్చకులు మాడుగుల నాగరాజు శర్మ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం


ఎస్ఎస్ తాడ్వాయి: విజేతలకు షీల్డ్ అందజేస్తున్న సర్పంచ్ అశ్విని



వాజేడు: క్రికెట్ కిట్లను పంపిణీ చేస్తున్న రాంబాబు

ఎస్ఎస్ తాడ్వాయి: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని సర్పంచ్ అశ్విని అన్నారు. మండలంలోని రంగాపూర్‌లో అదే గ్రామానికి చెందిన కొమురం రామకృష్ణ జ్ఞాపకార్థం అభ్యుదయ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ పోటీల్లో తాడ్వాయి జట్టు విజేతగా నిలిచింది. ద్వితీయ స్థానంలో రంగాపూర్ జట్టు నిలిచింది. గెలుపొందిన క్రికెట్ క్రీడాకారులకు రంగాపూర్ సర్పంచ్ ఇర్ప అశ్విని, సూర్యనారాయణలు షీల్డ్‌లు అందజేశారు.

క్రికెట్ కిట్ల అందజేత

వాజేడు: మండల పరిధిలోని ఘనపురం, మొట్లగూడెం గ్రామాల యువతకు వెల్ విజన్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం క్రికెట్ కిట్లను అందజేశారు. సంస్థ అధినేత కందుల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం ఇన్‌చార్జ్ కుమ్మరి రాంబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి సమయంలోనైనా మానవతా దృక్పదంతో ఆదుకోవాడానికి వెల్ విజన్ సేవా ఫౌండేషన్ అందుబాటులో ఉంటుందన్నారు.

సభకు తరలిరావాలి


మాట్లాడుతున్న జెడ్పీటీసీ పాయం రమణ

వెంకటాపురం(కె): బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు(బుధవారం) నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని జెడ్పీటీసీ పాయం రమణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంపా రాంబాబు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ.. ఖమ్మంలో నిర్వహించే సభకు నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సూరిబాబు, లాలిబాబు, సమ్మయ్య, సారయ్య, ఎంపీటీసీలు సాంబశివరావు, నాయకులు బాలసాని వేణు, అధికార ప్రతినిధి డర్రా దామోదర్, వేల్పూరి లక్ష్మీనారాయణ, గాందర్ల నాగేశ్వరావు, బాలసాని మధు, శివాజీ, మద్దూకూరి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

పోలీసుల దాడులు

మహాముత్తారం: మండలంలోని బోర్లగూడెం, గాదెరాంపల్లి, ప్రేమ్‌నగర్, పోచంపల్లి, పెగడపల్లి గ్రామాల్లో కాటారం ఎక్సైజ్ సీఐ ప్రశాంతి ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 1000 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 100 కేజీల చెక్కర, 10కేజీ బెల్లంతో పాటు 25 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఎక్సైజ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలి


మహదేవపూర్: క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్న అధికారులు

మహదేవపూర్: మండలంలో మిర్చి పంట సాగు చేసే రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలని ఉద్యానశాఖ అధికారి రమేశ్, ఏఓ ప్రభావతిలు సూచించారు. మండల కేంద్రంలోని మిర్చి తోటలను వారు మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. మిర్చిలో ఆశిస్తున్న తామర పురుగు ఉధృతి, వడలు, తెగులు నివారణపై పలు సూచనలు చేశారు. మిర్చి సాగు చేసే రైతులు దుక్కి నుంచే సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, అందులో విత్తనశుద్ధి, మెటరైజియం రెండున్నర టన్నులు ఒక హెక్టార్‌కు, సుడోమోనాస్ ఫ్లోరిషన్స్ తదితర బ్యాక్టీరియల్ శిలేంద్ర నాశలను విధిగా వాడాలని తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది నల్ల తామర పురుగు ఉధృతి తగ్గిందని తెలిపారు. మిర్చి రైతులు వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటిస్తూ పంటలను రక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ, రైతులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: యాసంగి వరి సాగులో తీసుకోవాలిన్న యాజమాన్య పద్ధతులపై వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం వరి ప్రధాన శాస్త్రవేత్త దామోదర్‌రాజు రైతులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు కొర్కిశాల, బద్దంపల్లి గ్రామాల్లోని వరి పంటలను పరిశీలించారు. వరిపంట సాగులో చీడలు, తెగుళ్లువచ్చే పరిస్థితులను వాటి నివారణకు వాడాల్సిన పురుగు మందులను పోషకాల మోతాదులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త నాగభూషణం, ఎంటమోలజిస్టు శ్రావణ్, నర్సయ్య, మండల వ్యవసాయ అధికారి సురేందర్ రెడ్డి, ఏఈఓలు నాగరాజు, శ్రీకాంత్, యోగిల, ప్రవళిక, రైతులు పున్నంచందర్‌రావు, సాగర్, కృష్ణరెడ్డి, ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.


మొగుళ్లపల్లిలో..

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

- పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధు


చెక్కులు అందజేస్తున్న పుట్ట మధు, జక్కు శ్రీహర్షిణి

కాటారం: సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు వరమని బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. మండల కేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కాటారం, మహాముత్తారం, మహదేవపూర్, మల్హర్, పలిమెల మండలాలకు సంబంధించిన 27 మంది లబ్ధిదారులకు జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణితో కలిసి పుట్ట మధు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవుల్లో ఉన్నా లేకున్నా ప్రజా సేవే లక్ష్యంగా తాము ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. అధికారం, పదవులతో సంబంధం లేకుండా నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ నిత్యం వారికి అందుబాటులో ఉంటున్నామన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన తాను, జక్కు శ్రీహర్షిణి ఉన్నత పదవుల్లో ఉంటే జీర్ణించుకోలేని కొందరు అనేక కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. 40 ఏళ్లుగా ఈ ప్రాంతాన్ని పాలించిన స్థానిక ఎమ్మెల్యే, ఆయన తండ్రి ఈ ప్రాంతానికి ఏం చేశారో వివరించాలని సవాలు విసిరారు. నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కుట్రలను తిప్పి కొట్టి ప్రజలను చైతన్యం చేయడానికి నడుంకట్టాలని సూచించారు. జక్కు శ్రీహర్షిణి మాట్లాడుతూ.. గత పాలకులు ఈ ప్రాంతంలోని పేదలను విస్మరించారని అన్నారు. గతంలో సీఎంఆర్‌ఎఫ్ అంటే ప్రజలకు తెలియదని పుట్ట మధు కృషితో కోట్లాది రూపాయలు పేద ప్రజల ఆరోగ్య ఖర్చులకు అందుతున్నాయని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో పుట్ట మధు గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యూత్ జిల్లా నాయకుడు జక్కు రాకేశ్, మండల అధ్యక్షుడు తోట జనార్దన్, రాజు, రాఘవరెడ్డి, లింగంపల్లి శ్రీనివాస్‌రావు, జవ్వాజి తిరుపతి, యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు భూపెల్లి రాజు, ఎంపీపీ బాన్సోడ రాణిబాయి, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, రామిళ్ల కిరణ్, ఎంపీటీసీలు బాసాని రవి, రాజమణి, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలనకు కృషి

మొగుళ్లపల్లి: అవినీతి నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహసీల్దార్ సుమన్, ఎంపీడీఓ కృష్ణవేణి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రక్షణవేదిక నూతన సంవత్సరం క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా వినియోగించుకోన్నారు. ఈ చట్టాన్ని దుర్వినియోగం కాకుండా చూడవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని చట్టం ప్రాధాన్యతను ప్రజలకు యువతకు అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ సురేందర్‌రెడ్డి, ఏపీఎం రవివర్మ, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సహ చట్టం సభ్యులు తిరుపతి, రమేశ్, సారయ్య, విజేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.